ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 28 అక్టోబరు, 2026 | పేజీలు : 08

ఎల్ నినో నేపథ్యంలో తాగునీటి సరఫరాకు ముందస్తు చర్యలు



ప్రజాపక్షం/ములుగు: ఎల్ నినో నేపథ్యంలో తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. నవంబర్ 15 నుండి డిసెంబర్ 31 వరకు జిల్లాలోని అన్ని ఆవాసాల్లో తాగునీటి వసతులపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. మంగళవారం ములుగు కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, ఉపాధిహామీ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడారు. చేతిపంపులు, మోటార్లకు మరమ్మత్తులు చేయాలని, పైపులైన్ల లీకేజీలను అరికట్టాలని, నీటి ట్యాంకులను శుభ్రం చేయాలని ఆదేశించారు. నీటి నాణ్యతను పరీక్షించడంతో పాటు తాగునీటి కొరత ఏర్పడే అవకాశమున్న ఆవాసాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంపత్‌రావు, డిఆర్‌డిఓ రవీందర్, వెంకయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి సునీతతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

యువతను సామాజిక కార్యక్రమాలలో
భాగస్వాములు చేయాలి

కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



ప్రజాపక్షం/హనుమకొండ : యువతను పలు సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములను చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మై భారత్ కో ఆర్డినేటర్లు, ఇతర అధికారులను ఆదేశించారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మై భారత్ కో ఆర్డినేటర్లు, అధికారులతో యువతకు సంబంధించిన అంశాలు, హనుమకొండ లోని యూత్ హాస్టల్ నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మై భారత్ పోర్టల్ లో ఎంతమంది యువత నమోదు అయ్యి ఉన్నారు, మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ కార్యక్రమాలను గురించి కలెక్టర్ మై భారత్ జిల్లా అధికారి భూక్యా సంజీవ్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... టీబీ ముక్త్ భారత్, తదితర సామాజిక కార్యక్రమాలలో మై భారత్ వాలంటీర్లు, యువతను భాగస్వాములను చేయాలన్నారు. శిక్షణకు వచ్చిన మై భారత్ అధికారులు చారిత్రక వరంగల్ జిల్లాలో వేయి స్తంభాల దేవాలయం, రామప్ప, మేడారం, కాకతీయుల కాలం నాటి గొలుసు కట్టు చెరువులు,ఆలయాలను సందర్శించి వాటి ప్రాముఖ్యతను తెలుసుకోవాలని సూచించారు. అదేవిధంగా హనుమకొండలోని యూత్ హాస్టల్ లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపడుతామన్నారు. యూత్ హాస్టల్ లో వసతులు మెరుగ్గా ఉండేలా యువతకు ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.శిక్షణలో భాగంగా జిల్లాకు వచ్చిన వివిధ రాష్ట్రాలకు చెందిన మై భారత్ అధికారులు సుమీ సింగ్, విజయ్ సూర్య, ప్రశాంత్ కుమార్, యష్ మహేశ్వరి, అనూష పారిక్, అబ్దుల్లా అహ్మద్, మెహుల్ బాబూ భాయ్ లతో కలెక్టర్ మాట్లాడారు.ఈ సందర్భంగా వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 20262027 పోస్టర్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సమావేశంలో మై భారత్ జిల్లా అధికారి భూక్యా సంజీవ్, జాతీయ యువజన అవార్డు గ్రహీత మండల పరశురాములు, ఆర్ అండ్ బి డీఈ గోపీ కృష్ణ, ఏఈ ఉదయ్, క్రీడల శాఖ నుండి మౌనిక, పింగళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డా.రత్నమాల రమా, డా. మమత, పాల్గొన్నారు.

తుఫాన్ నేపథ్యంలో
ముందస్తు జాగ్రత్త చర్యలు

అధికారులు అప్రమత్తంగా ఉండాలి
కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా



ప్రజాపక్షం/జనగామ : బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్ణబ్' తుఫాన్ నేపథ్యంలో ఈ నెల 29,29 తేదీల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎల్లో అలర్ట్ జారీ చేయడం జరిగిందని, ఈ నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంఇ ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. మంగళవారం విపత్తు నిర్వాహణకు ముందస్తు జాగ్రత్త చర్యలపై అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ నెల 27 ఉదయం 6 గంటల నుండి తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు 24 గంటలు కంట్రోల్ రూం పనిచేస్తుందన్నారు. కంట్రోల్ రూం బాధ్యతలను జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షిస్తారని, మండల స్థాయిలోనూ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అధికారులు, సిబ్బంది సెలవులు రద్దు చేసుకోవాలని, ఆర్డిఓలు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, నీటిపారుదల శాఖ, ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఎన్పిడిసిఎల్, ఇంజనీరింగ్, వైద్యాధికారులు, వ్యవసాయశాఖ అధికారులు గ్రామ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఈ నెల 27 నుండి 31 వరకు మంజూరైన అన్ని సెలవులను రద్దు చేసుకోవాలన్నారు. వారి సెలవులు రద్దు చేసినట్లు తెలిపారు. చెరువులు, నీటి వనరులపై పర్యవేక్షణ చేయాలని, జిల్లాలోని మైనర్ ఇరిగేషన్ చెరువులు,కుంటలు, చెక్‌డ్యాంలు, ప్రస్తుత నీటి నిల్వల వివరాలను అక్టోబర్ 27 నాటికి అందేయాలన్నారు. ఎఫ్‌టిఎల్ స్థాయిలో అంతకంటే ఎక్కువ నీరుఉ న్న ప్రతి చెరువు వద్ద లస్కర్లు, వర్క్ ఇన్స్‌పెక్టర్లను 24 గంటల పాటు కాపలాగా ఉంచాలని, చెరువులకు గండ్లు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు మండల కేంద్రాల్లో ఇసుక బస్తాలు, ఖాళీ గోనె సంచులు ఎల్త్ మూవింగ్ యంత్రాలను సిద్ధం చేసుయాలన్నారు. కాజ్‌వేలు, వంతెనల వద్ద భద్రతా చర్యలు చేపట్టలని, బారీకేట్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, కాజ్‌వేలపై నీరు ప్రవహిస్తున్నప్పుడు ఇరువైపులా ట్రాఫిక్‌ను వెంటనే నిలిపివేసి పోలీస్‌లతో పాటు రెవెన్యూ పంచాయతీరా సిబ్బంది ప్రహారాగా ఉండాలన్నారు. విద్యుత్ సరఫరాపై అప్రమత్తంగా ఉండాలని, ప్రతి విద్యుత్ కనెక్షన్ పరిధిలో అవసరమైన విద్యుత్ స్థంబాలు, కండక్టర్లు, ట్రాన్స్‌ఫార్మర్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ధాన్యాన్ని వర్షం నుండి రక్షించేందుకు సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల అధికారులు సమన్వయంలో పనిచేయాలని ఆదేశించారు. ఎవరు నిర్లక్ష్యం చేసినా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ఏడి శ్రీనివాస్, ఎస్టీఎఫ్ కార్యదర్శి గోరసింగ్, సిఎంఓ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మైనర్ల చేతుల్లో బైక్‌లు, సెల్ ఫోన్లు, మత్తు పదార్థాలు
సమాజానికి పెను ముప్పు!

ఎసిపి సదానంద్

ప్రజాపక్షం/మద్దూరు/ధూళ్మిట్ట : మైనర్ చేతుల్లో బైక్‌లు, సెల్‌ఫోన్లు, మత్తు పదార్థాలు ఉండడం సమాజానికి పెను ముప్పు అని హూస్నాబాద్ ఏసిపి సదానంద్, చేర్యాల సీఐ బానోత్ రమేష్ నాయక్ పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా ధూళ్మిట్ట మండలం లోని లింగాపూర్ గ్రామంలో హూస్నాబాద్ ఏసిపి సదానంద్ పర్యవేక్షణలో మంగళవారం రాత్రి 7 గంటల సమయంలో చేర్యాల సీఐ బానోత్ రమేష్ నాయక్, మద్దూరు ఎస్ఐ మహమ్మద్ ఆసిఫ్, చేర్యాల ఎస్ఐ అపూర్వ రెడ్డి, కొమురవెల్లి మహేష్, అక్కన్నపేట ప్రశాంత్, కోహెడ అభిలాష్‌లతో పాటుగా పోలీస్ సిబ్బంది గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. శాంతిభద్రతల పరిరోణ, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడమే లక్ష్యంగా చేపట్టిన ఈ తనిఖీల్లో సుమారు 150 వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు. పలు వాహనాలకు చాలాండ్లను విధించారు. అలాగే గ్రామ సర్పంచ్ మారెడ్డి నారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ లింగంలతో కలసి గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, వాహన దారులకు నేరాలను అరికట్టడం, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడమే ఈ కార్డన్ అండ్ సెర్చ్ తనిఖీల ప్రధాన ఉద్దేశం అని హూస్నాబాద్ ఏసిపి సదానంద్ తెలిపారు. మొన్న ఓ బాలికపై పలు గ్రామాలకు చెందిన ముగ్గురు మైనర్లతో సహా నలుగురు వ్యక్తులు అఘాయిత్యం ఘటనతో జిల్లా వ్యాప్తంగా అలజడి సృష్టించిన ఘటనలు పునారావృత్తం కారాదని, క్షేత్రస్థాయిలో వీటిని అరికట్టడానికే ఇలా కార్యక్రమాలను చేపట్టినట్లు ఏసీపీ తెలిపారు. పోలీసుల నిఘా ఎప్పుడు ఉంటుందని, మాదకద్రవ్యాల విక్రయాలు, వినియోగం గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులకు ఓటీపీలు చెప్పవద్దని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని ఏసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సీఐ బానోత్ రమేష్ నాయక్, మద్దూరు ఎస్ఐ మహమ్మద్ ఆసిఫ్, చేర్యాల ఎస్ఐ అపూర్వ రెడ్డి, కొమురవెల్లి మహేష్, అక్కన్నపేట ప్రశాంత్, కోహెడ అభిలాష్‌లతో పాటుగా పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, మహిళలు యువత, విద్యార్థులు, పాల్గొన్నారు.



27 మందికి కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



ప్రజాపక్షం/భీమదేవరపల్లి: భీమదేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 27,03,132 విలువైన కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీవో, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు పోచంపల్లి రాజిరెడ్డి, సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హన్మకొండ శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ కృషితో అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతోందని తెలిపారు.ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలుసుకుని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ముడు తండాలో 30న పౌరహక్కుల దినోత్సవం

ప్రజాపక్షం/నెక్కొండ: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 30న నెక్కొండ మండలం ముడుతండాలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తహసీల్దారు వేముల రాజ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులు హాజరై ఎస్సి, ఎస్‌టిలకు ప్రభుత్వం కల్పిస్తున్న హక్కులు, చట్టపరమైన రక్షణలు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ తమ హక్కులపై అవగాహన ఉండేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గరిగె సుమతి కోరారు. వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్‌లో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల చేపట్టిన సమ్మెకు ఆమె నాయకత్వంలో పార్టీ నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల సంపత్ పటేల్ మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉద్యోగులు తమ సమస్యలను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల డిమాండ్లు నెరవేరే వరకు పార్టీ అండగా ఉంటుందని గరిగె సుమతి, పెండ్యాల సంపత్ పటేల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూచన సునీత, దాసరి శ్రీదేవి, రాచర్ల రచన, ఉమా, భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి



ప్రజాపక్షం/వరంగల్: వరంగల్ జిల్లా ను కరువు ప్రాంతంగా ప్రకటించి సహాయక చర్యలు చేపట్టాలని ఏఐకేఎంఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌కు అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) నాయకులు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలనినో వల్ల గత జూన్ నెల నుండి సెప్టెంబర్ వరకు తక్కువగా వర్షపాతం నమోదు అయిందని, జిల్లాలో పాక్షికంగానే పంటలు పండాయని, దీనికి తోడు ఎండల తీవ్రత వల్ల కూడా ఉన్న కాస్త పంటలు ఎండిపోయాయన్నారు. వర్షపాతం లోటు భారీగా ఉండడంతో బావులు బోరు బావులు చెరువులలో నీటిమట్టం తగ్గుతున్నందున వరి పైరులు ఎండిపోతున్నాయన్నారు. దీనికి తోడు లో వోల్టేజ్ కరెంటు సప్లై కారణంగా మోటర్లు కాలిపోతున్నాయి. వ్యవసాయానికి ఇచ్చే కరెంటు సప్లై కూడా తగ్గిపోయింది. ఇది చాలదన్నట్లు చార్జీల పేరుతో రాష్ట్రంలో ప్రజలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.7635 కోట్ల రికవరికి డిస్కములకు అనుమతిస్తూ ఆమోదముద్ర వేసిందన్నారు. అంతేకాక నవంబర్ డిసెంబర్ మాసాల నుండి యూనిట్‌కు 50 పైసలు కరెంట్ చార్జీలు పెరుగుతాయని ప్రజలను కృంగదీస్తుందన్నారు. ఈ రబి సీజన్లో పంటలు వేయకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారు. రైతులకు వ్యవసాయ కూలీలకు ప్యాకేజీ ప్రకటించకుండా తక్షణ కరువు నివారణ చర్యలు చేపట్టకుండా కేంద్ర ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని ప్రకటించి చేతులు దులుపుకున్నారని ఆయన విమర్శించారు. వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు బండి వెంకటేశ్వర్లు, గంద్రాతి హరిబాబు, బన్న నర్సింగం, ఎండి అక్బర్ తదితరులున్నారు.

రోడ్డు ఆక్రమణపై ఫిర్యాదు చేసినా పట్టించుకోరా..?



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: తమ ప్లాట్‌కు వెళ్లే దారిని కాంపౌండ్ గోడతో మూసివేశారని అమరవాది నగర్, గోపాల్‌పూర్‌లోని 100 ఫీట్ల రోడ్డు సమీపానికి చెందిన పర్లపెల్లి కల్పన, ఆమె భర్త రవీందర్ ఆరోపిస్తున్నారు. నాలిక రామచంద్రం ఇంటి నిర్మాణంతో పాటు కాంపౌండ్ గోడను రోడ్డును ఆక్రమించేలా నిర్మించాలని వారు పేర్కొంటున్నారు.

ఫిర్యాదు చేసిన పరిష్కారం కరువు: సుమారు 20 అడుగుల మేర రహదారి ఆక్రమణకు గురైందని, దీనితో తమ ప్లాట్‌లోకి వెళ్లేందుకు దారి లేకుండా పోయిందని కల్పన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై సెప్టెంబర్ 24న కాజీపేట మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు పరిష్కారం లభించలేదని చెబుతున్నారు.

అధికారుల పరిశీలన ఏదీ?: తమ సమస్య పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్న సమయంలో కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌లో తమపై ఫిర్యాదు చేశారని బాధితులు పేర్కొంటున్నారు. రహదారి అసలు హద్దులు ఎంత? నిర్మాణం అనుమతుల ప్రకారమే జరిగిందా? ఆక్రమణ జరిగిందా? అనే అంశాలపై అధికారులు విచారణ చేపట్టాల్సి ఉంది.

టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించేనా?: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే స్పందించి స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని బాధితులు కోరుతున్నారు. ప్రభుత్వ రహదారి హద్దులను రికార్డుల ఆధారంగా నిర్ధారించి, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టినట్లు తేలితే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తమ ప్లాట్‌కు వెళ్లేందుకు చట్టబద్ధమైన దారి కల్పించాలని కోరుతున్నారు. బాధితుల ఫిర్యాదుపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాపక్షం/నెక్కొండ: తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యూనైటెడ్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నట్లు సంఘం ప్రతినిధులు వెల్లడించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సుమారు 50 వేల మంది ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, రాష్ట్ర కార్యదర్శి సత్తు వెంకన్న తదితర నాయకుల ఆధ్వర్యంలో సంఘం కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి, వారి హక్కుల సాధనకు కృషి చేస్తానని చామకూరి అజేయుడు పేర్కొన్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఆయన ఎన్నిక పట్ల పలువురు ఉద్యోగులు, సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం



ప్రజాపక్షం/నర్సంపేట: కాకతీయ విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) సమన్వయకర్త డాక్టర్ ఈసం నారాయణ ఆధ్వర్యంలో నర్సంపేటలోని బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈసం నారాయణ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల అనేక మంది జీవితాలు నాశనం కావడమే కాకుండా, ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని తెలిపారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, ఉన్నత నైతిక విలువలను అలవర్చుకుని, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థులే భావి భారత నిర్మాణానికి పునాదులని, యువత ఆరోగ్యంగా, క్రమశిక్షణతో జీవిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మోర్తాల రామ్ రాజ్ నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ జిల్లా సమన్వయకర్త ప్రొఫెసర్ డాక్టర్ రాంబాబు, బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్, బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సిద్ధార్థ, అధ్యాపకులు రవీందర్, రాజ్‌కుమార్, యాకేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో రక్తదాన శిబిరం



ప్రజాపక్షం/హనుమకొండ : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో, రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో భీమారం శుభం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 101 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ స్వయంగా రక్తదానం చేసి, ఇతరులకు ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, రక్తదానం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో విలువైన ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, అదనపు డీసీపీలు సురేష్, వి. శ్రీనివాస్, ఏసీపీలు మధుసూదన్, నరసింహారావు, సత్యనారాయణ, ఏఆర్ ఏసీపీలు నాగయ్య, అనంతయ్య, సురేంద్ర, సీఐలు, ఎస్ఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి.శ్రీనివాస్ రావు, రెడ్ క్రాస్ జిల్లా పాలక మండలి సభ్యులు కె.రాకేష్ రావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డిని కలిసిన పిఏసిఎస్ చైర్మన్లు

ప్రజాపక్షం/ఖానాపురం: నర్సంపేట నియోజకవర్గ ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డిని నియోజకవర్గంలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల(పిఏసిఎస్) చైర్మన్లు మర్యాదపూర్వకంగా కలిశారు. డిసిసిబి మహాసభ సభ సమావేశానికి హాజరైన అనంతరం ఎంఎల్ఏ స్వగృహంలో సమావేశమై సహకార సంఘాల అభివృద్ధి, నియోజకవర్గ ప్రగతికి సంబంధించిన పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. దీనిపై ఎంఎల్ఏ సానుకూలంగా స్పందించినట్లు చైర్మన్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండపల్లి సొసైటీ చైర్మన్, నియోజకవర్గ కన్వీనర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, చెన్నారావుపేట, అమీనాబాద్, దుగ్గొండి, నర్సంపేట, నాచినపల్లి, ఖానాపురం, నల్లబెల్లి, గురిజాల సొసైటీల చైర్మన్లు భూక్య గోపాల్‌నాయక్, మొగిలి వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, కిరణ్ రెడ్డి, వేలదే శ్రీనివాస్, రఘుపతిరావు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక డ్రైవ్

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: నగరంలో సీజనల్ వ్యాధుల నివారణకు వరంగల్ నగరపాలక సంస్థ అర్బన్ మలేరియా సిబ్బంది మంగళవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా 11, 13. 22, 23, 28, 29వ డివిజన్లలో గ్యాంగ్ వర్క్ చేపట్టి దోమల నివారణ చర్యలు చేపట్టారు. కాలువల్లో దోమల మందు పిచికారీ చేయడంతో పాటు సాయంత్రం వేళల్లో ఫాగింగ్ నిర్వహించారు. ప్రజలు పరిసరాల్లో నీరు నిల్వ ఉంచకుండా చూసుకోవాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు యాంటీ లార్వా చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బయాలజిస్ట్ రజిని, హెల్త్ ఇన్స్‌స్పెక్టర్ మధుకర్, హెల్త్ అసిస్టెంట్ పాశం రవి, మలేరియా సిబ్బంది నరేష్, పవన్, మహేష్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ మధుపై చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/కుమారస్వామి అతని వ్యవసాయ భూమి, ఒడ్డును ఆనుకోని ఉన్న మరో వ్యక్తి భూమికి సంబంధించిన హద్దురాల విషయంలో ఇరువురి మధ్య విభేదాలు తలెత్తడంతో ఆ వ్యక్తి కమలాపూర్ పోలీస్ స్టేషన్ లో గత కొంత కాలం క్రితం ఫిర్యాదు చేయడం జరిగిందని, ఈ విషయం పై గతంలో సిఐ నవీన్ తో పాటు ఎస్ఐ దిలీప్ కొంత కాలం క్రితం ఇరువరి మధ్య సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేశారు. అయినప్పటికి వారి సమస్య పరిష్కారం కాకపోవడంతో ఎస్ఐ మధు ఆ హద్దురాళ్ళ సమస్య పై కుమారస్వామిని పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఎస్ఐ మధు అసభ్యకరంగా మాట్లాడారని, వెంటనే అతని పై ఉన్నతాధికారులు తమ చర్యలు తీసుకోవాలని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయం పై ఎస్ఐ మధు ను వివరణ కోరగా కుమారస్వామి చేసిన ఆరోపణలో ఎలాంటి వాస్తవం లేదని తెలిపారు.

బాధిత కుటుంబానికి సుందర్ రాంరెడ్డి భరోసా



ప్రజాపక్షం/దేవరుప్పుల: అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి అండగా నిలిచారు. మండలంలోని సింగరాజుపల్లికి చెందిన పార్టీ కార్యకర్త రాపాక సురేందర్ పెద్ద కుమార్తె శ్రీనిక (10వ తరగతి) రెండు కిడ్నీలు దెబ్బతిని తీవ్ర ఇబ్బందులు పడుతోంది. ఈ విషయం తెలుసుకున్న సుందర్ రాంరెడ్డి మంగళవారం వారి ఇంటికి వెళ్లి బాలిక పరిస్థితిని తెలుసుకున్నారు. వారానికి రెండుసార్లు చొప్పున ఆరు నెలల పాటు డయాలసిస్ చేయించాలని, వారానికి రూ.12వేల వరకు ఖర్చవుతుందని తెలుసుకుని చలించిపోయారు. వెంటనే తక్షణ సాయంగా రూ.20వేల నగదు అందించారు. ఆరు నెలల పాటు అయ్యే వైద్య ఖర్చులను పూర్తిగా తానే భరిస్తానని భరోసా ఇచ్చారు. ఆపదకాలంలో అండగా నిలిచిన సుందర్ రాం రెడ్డికి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా అధ్యక్షుడిని పరామర్శించిన మండల నాయకులు

ప్రజాపక్షం/తాడ్వాయి: ఇటీవల మెట్ల పై నుండి జారి గాయ పడిన బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ని హైదరాబాద్ లోని నివాసంలో తాడ్వాయి మండల నాయకులు కలిసి పరామర్శించారు. ఆయన తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సర్పంచ్ కోటెం ప్రవళికతో పాటుగా ఉప సర్పంచ్ దుర్గం నవీన్, వార్డు మెంబర్లు బంగారు భవాని, సీనియర్ నాయకులు పిన్నింటి యాదిరెడ్డి, బయ్యాక పేట మాజీ సర్పంచ్ సమ్మిరెడ్డి, యూత్ నాయకులు గంట మనోజ్ రెడ్డి, మనుగొండ నవీన్, గట్టు వంశీ, ఇర్ప సందీప్ కార్యకర్తలు తరలివెళ్లారు.

సీజనల్ వ్యాధుల నివారణకు దోమల మందు పిచికారీ

ప్రజాపక్షం/వాజేడు: మండలంలోని గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీ పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ బోదె బోయిన భరత్ కుమార్ ఆధ్వర్యంలో ఇప్పగూడెం గ్రామంలో ఇంటింటి దోమల మందు పిచికారీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మేడారంలో ఫిజికల్ గ్రౌండ్ ఏర్పాటు


ప్రజాపక్షం/తాడ్వాయి: రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మండలంలోని మేడారం బస్టాండ్ ప్రాంగణంలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు శిక్షణ పొందేందుకు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతతో పాటు క్రికెట్ క్రీడాకారులకు ఉపయోగపడేలా స్థలాన్ని శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా మేడారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని తరుణ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో కష్టపడుతున్న యువతకు సరైన వాతావరణం, అవసరమైన సదుపాయాలు అందించడం మనందరి బాధ్యత అని యువత శారీరకంగా, దృఢంగా తయారై పట్టుదలతో సాధన చేసి అనుకున్న స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడారం సర్పంచ్ పీరీల భారతివెంకన్న, మేడారం యువజన సంఘం అధ్యక్షులు ఆలం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పదవుల్లో ఇద్దరు బిసిలకు అవకాశం కల్పించాలి



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ఎలక్షన్ల ముందు బీసీల జపం చేసి, అధికారంలోకి వస్తే విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని నమ్మబలికి..కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలను నమ్మించి..బీసీల ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చాక..బీసీల వ్యతిరేక వైఖరిని అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల వ్యతిరేక వైఖరిని మార్చుకొని..వచ్చే నెలలో గవర్నర్ కోటాలో భర్తీ చేయనున్న మూడు ఎమ్మెల్సీ నామినేటెడ్ పదవుల్లో రెండు నామినేటెడ్ ఎమ్మెల్సీ పదవులను బీసీలకు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన వితేకరుల సమావేశంలో మాట్లాడారు. జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు రాజకీయ పదవులు, నిర్ణయాధికారంలో తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదని ఆవేదనను వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో అగ్రవర్ణ పార్టీలు బీసీలను ఓటర్లుగానే పరిగణిస్తున్నారని, ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపులోనూ ఆర్థిక స్తోమత లేదనే కారణాలతో ఎమ్మెల్యే టికెట్లను నిరాకరిస్తున్నారని మండిపడ్డారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకుండా..సామాజిక న్యాయం సాధ్యం కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఇద్దరు రెడ్లకు టికెట్లను కేటాయించి బీసీలను తీవ్రంగా అవమానించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో గవర్నర్ కోటాలో భర్తీ చేయనున్న ఎమ్మెల్సీ పదవుల్లో అర్హత, సామాజిక సేవ, పార్టీ పట్ల నిబద్ధత కలిగిన బీసీ నాయకులకు అవకాశం కల్పించాలని వేణుగోపాల్ గౌడ్ కాంగ్రెస్ అధిష్టానానికి సూచించారు.

ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా దోమ కుమార్



ప్రజాపక్షం/హసన్‌పర్తి : ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా దోమ కుమార్ ను నియమిస్తూ మంగళ వారం ఆయన కు నియామక పత్రాన్ని అందచేశారు.దోమ కుమార్ తనపై నమ్మకంతో ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గాదె లింగమూర్తి , ప్రధాన కార్యదర్శి అను సత్యం. దయాకర్ కార్యనిర్వాక అధ్యక్షులు సునీల్ కుమార్.అసోసియేషన్ డైరెక్టర్లందరికీ, తన తోటి ఫోటో గ్రాఫర్ మిత్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం దోమ కుమార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అభివృద్ధికి, ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఫోటోగ్రాఫర్లందరినీ సమన్వయం చేసుకుంటూ,వారి వృత్తిపరమైన అభివృద్ధికి ఐక్యతకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.తనకు ఈ బాధ్యతను అప్పగించిన అసోసియేషన్ పెద్దలు, సభ్యులు ఫోటోగ్రాఫర్ మిత్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతాయుతంగా పనిచేస్తానని దోమ కుమార్ వెల్లడించారు.

రామప్ప దేవాలయం సందర్శించిన జర్మనీ దేశస్తుడు



ప్రజాపక్షం/వెంకటాపూర్: మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని మంగళవారం జర్మనీ దేశానికి చెందిన పాబియన్ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారికి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం, కాకతీయుల చరిత్ర గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ భారతీయ సంస్కృతి, చరిత్ర అంటే ఎంతో ఇష్టమన్నారు. కాకతీయ కట్టడాలైన రామప్ప, వెయిస్థబాలగుడిల లోని శిల్ప కళ అద్భుతంగా ఉన్నాయని, ఇక్కడి వంటకాలు, అతిథ్యం చాలా బాగున్నాయని కోనియాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి పర్యాటక శాఖ బోట్లలో బోటింగ్ చేశారు. వారి వెంట ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలీసులు బద్రు, అరుణ్, శ్రీకాంత్, శ్రీనివాస్, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యార్థుల సమగ్ర వికాసానికి క్రీడలు దోహదం



ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ : క్రీడలు విద్యార్థుల్లో పోటీతత్వం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అన్నారు. మంగళవారం కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన అంతర్ కళాశాలల క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు.కాకతీయ విశ్వవిద్యాలయ ఓఎస్డీ ఆచార్య వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు నిరంతరం సాధన చేస్తూ తమ క్రీడా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడంతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.కాకతీయ విశ్వవిద్యాలయ క్రీడా విభాగం కార్యదర్శి డాక్టర్ శాస్త్రి మాట్లాడుతూ అంతర్ కళాశాలల క్రీడా పోటీలు విద్యార్థులకు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు మంచి వేదికగా నిలుస్తాయని అన్నారు. క్రీడల్లో రాణించి విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల క్రీడా విభాగ అధ్యాపకులు డాక్టర్ ఏ.టి.బి.టి. ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు కళాశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, సహాయ రిజిస్ట్రార్ సునీల్, భూక్య రాజు, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ ఆదిరెడ్డి, వివిధ కళాశాలల క్రీడా విభాగ అధ్యాపకులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెండవ విడుత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై పరిశీలన



ప్రజాపక్షం/వేలేరు : వేలేరు మండలంలోని గుండ్లసాగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో గ్రామపంచాయితీ కార్యాలయం ఎదుట గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు నిరసన వ్యక్తం చేసిన సంగతి విధితమైన సంధర్భంగా మంగళవారం హౌజింగ్ ఎ ఇ అభిలాష్,ఇరిగేషన్ ఎ ఇ విజయ్ గ్రామపంచాయితీ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి సమక్షంలో గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారి స్థిగతులను పరిశీలించారు.ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఇండ్లులేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలనే సదుద్దేశంతో చేపట్టిన కార్యక్రమంలోబాగంగా మంగళవారం గ్రామంలో పర్యటించి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసం పరిశీలన చేడయం జరిగిందని అన్నారు.కార్యక్రమంలో హౌసింగ్ ఎ ఇ అభిలాష్,ఇరిగేషన్ ఎఇ విజయ్,గ్రామపంచాయితీకార్యదర్శి సత్యనారాయణరెడ్డి,కారోబార్ మహేష్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావం... తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళా ప్రదర్శన

ప్రజాపక్షం/లింగాలఘణపురం: మండలం లోని కుందారం గ్రామంలో జనగామ జిల్లా కలెక్టర్ సమాచార పౌర సమాధార శాఖ ఆదేశాల మేరకు ఎన్ నీలో పరిసరాల పరిశుభ్రత పొగాకు గుట్కాలకు యువత బానిస కాకుండా పలు అంశాలపై కళాకారులు పాటల రూపంలో రైతులు ఆరుతడి పంటలపై రైతులు మొగ్గ చూపాలని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో0 కళాకారులు జనగామ జిల్లా అధ్యక్షుడు గట్టగల్ల సంజీవ బోనోత్ గణేష్, జనగామ శంకర్, చంద్రశేఖర్, బావడ్ల పెళ్లి చిరంజీవి, కారు పోతుల సోమయ్య, కే.మిడి కనకరాజు, అనుపర్తి స్వప్న, సల్ల చామంతి తదితరులు పాల్గొన్నారు.

31 కొత్త గూడెంలో టిపిపి ఆవిర్భావ సభ

ప్రజాపక్షం/పాలకుర్తి : ఈ నెల 31న కొత్త గూడెం లో జరిగే తెలంగాణ ప్రజా ఫ్రంట్ 17వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి వెంకన్న జిల్లా కార్యదర్శి యాకస్వామి లు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దశబ్దాలుగా పోరాడి ఎంతోమంది అమరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించి 13 సంవత్సరాలు గడుస్తున్నా అన్ని వర్గాల ప్రజలు అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. మిగులు బడ్జెట్ తో వున్న తెలంగాణ రాష్ట్రాన్ని గత బిఆర్ఎస్ కేసీఆర్ అప్పుల తెలంగాణ గా మార్చారని అన్నారు. విద్య వైద్య రంగంపూర్తిగా ప్రజలకు అందడం లేదని యువతకు ఎలాంటి ఉద్యోగ అవకాశాలు లేకపోవడం వలస యువత వలస కార్మికులుగా తయారవుతున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంబానీ అదానీ చేతుల్లో పనిచేస్తున్నాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభ ను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు కొమురయ్య, లోక నాదం, సుధాకర్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

ప్రజాపక్షం/బచ్చన్నపేట: అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వేముల మహాదేవ్‌ను బీఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మహాదేవ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు చల్ల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఫిరోజ్, నాయకులు చంద్రారెడ్డి, సతీష్‌రెడ్డి, సర్పంచ్‌లు భాస్కర్ రెడ్డి, వెంకట్, విజయ, సోములు, నాయకులు గోపాల్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

కెజిబివి విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

**ప్రజాపక్షం/టేకుమట్లఃఃః

చెరువులోకి ఎస్ఆర్ఎస్పీ నీరు



ప్రజాపక్షం/పాలకుర్తి : మండలంలోని ఈరవెన్ను గ్రామ సర్పంచ్ గాధరి కుమారస్వామి ప్రత్యేక చొరవతో ఎస్సారెస్పీ కాలువ ద్వారా చెరువులోకి నీటిని మళ్లించారు. కాలువలో పూడిక, ఇతర అడ్డంకులను తొలగించేందుకు జేసీబీతో మరమ్మతులు చేయించి, నీరు సజావుగా చెరువులోకి చేరేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల ఈ ప్రాంత రైతులకు ఉపయోగపడేందుకు ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటిని అందించినట్లు ఆయన చెప్పారు. కాలువ ద్వారా గ్రామ చెరువులోకి నీరు రాకుండా కాలువలో పూడిక చేరడంతో గ్రామ అవసరాలను దృష్టిలో ఉంచుకుని చెరువులోకి నీటిని మళ్లించినట్లు ఆయన చెప్పారు. చెరువులో నీటి నిల్వలు పెరగడం వల్ల గ్రామ రైతులకు ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోనె అశోక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీర్రు సోమేశ్వర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గోనె మహేందర్ రెడ్డి, నాయకులు అనుముల రమేష్, కొమురోజు, సోమయ్య, సింగిరెడ్డి, సత్తిరెడ్డి, సోమయ్య, మల్లేష్, రాము పాల్గొన్నారు.

బాక్సింగ్ పోటీల్లో అర్చితకు రజత పథకం

ప్రజాపక్షం/టేకుమట: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్జి ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో అక్టోబర్ 25, 26 తేదీల్లో బోడుప్పల్‌లో నిర్వహించిన అండర్ 17 రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో పిఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని పోషాల అర్చిత రజత పతకం సాధించి పాఠశాలకు, మండలానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా యువజన క్రీడల అధికారి చిర్ర రఘు, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ఎల్ జయపాల్ విద్యార్థిని పోషాల అర్చితను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రజిత పతకం సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదిరాల సుధాకర్, సహాయక వ్యాయామ విద్య ఉపాధ్యాయులు చాగంటి అనంద్, ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థిని సాధించిన విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

ప్రజాపక్షం/చిట్యాల: చల్లగరిగ గ్రామానికి చెందిన గుండ్ల అర్షిత్ తన పుట్టిన రోజు సందర్భంగా చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యం వలన చికిత్స పొందుతున్న పేషెంట్స్‌కు తనవంతుగా పండ్లు, వాటర్ బాటిల్స్ అందించారు. అనంతరం యువ కెరటం హర్షిత్ మాట్లాడుతూ ఎవరి పుట్టిన రోజు వేడుకలు జరిగిన యువకులు మద్యానికి గాని ఇతర మత్తులకు తావివ్వకుండా పేదవారికి కడపు నిండే విధంగా సాధ్యమైనంత వరకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని నా మనస్ఫూర్తిగా మీ అందరిలో ఒకడిగా కోరుకుంటున్నానన్నారు. నా జన్మదిన వేడుకలు జరుపుకునే క్రమంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సర్వ శరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పోక్సో చట్టం పిల్లలకు సరైన రక్షణ

ప్యానెల్ అడ్వొకేట్ దండు మోహన్



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : భారత ప్రభుత్వం పిల్లల రక్షణ కోసం 2012లో రూపొందించిన (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ పోక్సో యాక్ట్ 2012) పోక్సో చట్టం పిల్లలకు సరైన రక్షణ కల్పిస్తుందని పానెల్ అడ్వొకేట్ దండు మోహన్ తెలిపారు.హన్మకొండ జిల్లా ఉచిత న్యాయ సేవా సంస్థ (డిఎల్ఎస్ఏ) కార్యదర్శి, జడ్జీ ఎన్.వెంకట హైమా పూజిత ఆదేశాల మేరకు హన్మకొండ రెడ్డికాలనిలోని బాసిత్ నగర్ ప్రభుత్వ హై స్కూల్ లో మంగళవారం పోక్సో చట్టంపై అవగాహన సదస్సును డిఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన అడ్వకేట్ మోహన్ మాట్లాడుతూ.. ఈ చట్టం 18 సంవత్సరాల వయస్సులోపు పిల్లలకు వర్తిస్తుందని తెలిపారు. లైంగిక వేధింపుల పట్ల పిల్లలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తగిన మెలకువలను పిల్లలకు వివరించారు. ఎవరో చేసిన తప్పిదానికి పిల్లలు బాధ్యులు కారని, సహాయం కోరి వచ్చిన బాధిత పిల్లలకు తగిన సహాయ, సహకారాలు అందించాలని ఆయన కోరారు. లైంగిక వాంఛతో పిల్లల శరీర భాగాలను ఎవరూ ముట్టుకున్నా పోక్సో చట్టం పరిధిలోకి వస్తారని అన్నారు. ఈ చట్టం ప్రకారం నేర తీవ్రతను బట్టి 10 ఏండ్ల నుంచి 20 సంవత్సరాలు, యావజీవ కారాగారం, మరణ శిక్ష కూడా విధించే అవకాశం ఉంటుందన్నారు. బాధిత పిల్లలు తమకు నమ్మదగిన వ్యక్తుల ద్వార పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది సుందర్ రామ్, బాసిత్ నగర్ హెడ్మాస్టర్ పరమేశ్వర్, ఉపాధ్యాయులు సుమారు మూడువందల విద్యార్థిని, పాల్గొన్నారు.

కొమరం భీమ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు



ప్రజాపక్షం/మంగపేట : మంగపేట మండల కేంద్రంలో మంగళవారం ములుగు ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యానయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వీర యోధుడు కొమరం భీమ్ 87వ వర్ధంతి కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై బస్టాండ్ ఎదురుగా ఉన్న కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,ఆదివాసీల హక్కుల సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప పోరాట యోధుడు కొమరం భీమ్ అని కొనియాడారు. జల్, జంగిల్, జమీన్ (నీరు, అడవి, భూమి) అనే నినాదంతో పాటు, మా పాలన మా రాజ్యం అనే ఆశయంతో ఆదివాసీ ప్రజలను ఏకం చేసి, వారి హక్కుల పరిరక్షణ కోసం ధైర్యంగా పోరాడిన మహా విప్లవ వీరుడని పేర్కొన్నారు. కొమరం భీమ్ పోరాట స్ఫూర్తి, త్యాగం,ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన ఉద్యమం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, స్వయం పాలన సాధన కోసం ఐక్యంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూజారి సురేందర్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, చందర్లపాటి శ్రీనివాస్ రావు, యాలం రమేష్, యంపెల్లి వీరస్వామి, బాడిషా, ఆదినారాయణ, పూణెం ప్రశాంత్, గూడూరు రంజిత్, కబ్బాక లక్ష్మణ్, బూర్గుల సతీష్, దాసరి ఎల్లయ్య, బోడ రామచంద్రం, రావుల కేశవరావు, లంజపెల్లి రవి పాల్గొన్నారు.

సైబర్ నేరం జరిగిన వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలి



ప్రజాపక్షం/నర్సంపేట: నర్సంపేట పట్టణంలోని ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మంగళవారం సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట సీఐ ఎం. శ్రీనివాస్, ఎస్ఐ నిహారిక హాజరై విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ వాటిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు చదువుపై దృష్టి సారించి, మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలను అవసరమైన మేరకే ఉపయోగించాలని, అపరిచిత వ్యక్తులు పంపించే లింకులను పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని హెచ్చరించారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి అడిగినా చెప్పకూడదని, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. తమ బ్యాంకు ఖాతాల్లోకి తెలియని వ్యక్తుల నుంచి డబ్బులు జమ అయితే అధికారులకు, పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొయ్యడి సనత్ కుమార్, పారామెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శిరీష, వైస్ ప్రిన్సిపాల్ సూరయ్య, సంతోష్, వెంకన్న, రమేష్ నాయక్, లయన్ ప్రవీణ్, హరి భూషణ్, సందీప్, శ్వేత, నజీమా, కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్గం రవి సహకారం మరువలేనిది



ప్రజాపక్షం/కమలాపూర్:మండలంలోని ఉప్పల్ గ్రామ వాస్తవ్యులు, ప్రముఖ పారిశ్రామికవేత్త స్వర్గం రవి గతంలో వారి తండ్రి కీర్తిశేషులు స్వర్గం రాజేశ్వర్ రావు స్మారకార్థం ఉప్పల్ గ్రామ ప్రజల వినియోగం కోసం స్వర్గ రథం, ఫ్రీజర్ విరాళంగా ఇచ్చారని గ్రామ సర్పంచ్ మొండెద్దుల రమ నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... స్వర్గం రవి గ్రామాభివృద్ధి కోసం ఎన్నో రకాలుగా విరాళాలు అందించి ఉదారతను చాటుకున్నారని అలాంటి వ్యక్తి మా గ్రామంలో జన్మించడం అదృష్టంగా భావిస్తున్నామని, ఆయన చేసిన సేవలు గ్రామంలో చిరస్మరణీయంగా నిలుస్తాయని అన్నారు. అదే విధంగా ప్రస్తుతం ఉన్న ఫ్రీజర్ చెడిపోయినందున, దానిని బాగుచేయించడంతో పాటు మరోక కొత్త ఫ్రీజర్ విరాళంగా ఇచ్చారని తెలిపారు. వీరికి గ్రామపంచాయతి సర్పంచ్, పాలక వర్గం తరపున, గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతి పాలకవర్గం, గ్రామ పెద్దలు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటు నమోదుపై అవగాహన



ప్రజాపక్షం/ములుగు: రాబోయే పట్టభద్రుల ఎంఎల్సి ఎన్నికలలో అర్హులైన పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సూచించారు. ఉమ్మడి వరంగల్..ఖమ్మం..నల్గొండ పట్టభద్రుల ఎంఎల్సి కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డికి మద్దతుగా మంగళవారం ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ములుగు పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కెక్కెర్ల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలోని పట్టభద్రులను కలిసి ఓటు హక్కు నమోదు ప్రక్రియపై వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కేశెట్టి నవీన్, సిలువేరు సాంబయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు రాకేష్, యువ నాయకులు పొడాల కిషోర్, అప్పని రామన్న, బుసి గొండ రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నీటి బొట్టును కాపాడుకుందాం

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలందరూ ఇప్పటి నుంచే నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.కుళాయిలు, పైపుల్లో నీటి లీకేజీలను వెంటనే అరికట్టాలని, అవసరానికి మించి నీటిని వినియోగించకూడదని సూచించారు. స్నానం, బట్టలు ఉతకడం, వాహనాల శుభ్రత వంటి వాటిలో నీటిని వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఇళ్లలో వర్షపు నీటిని ఒడిసి పట్టే విధంగా రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్‌ను ప్రోత్సహించాలని, సాధ్యమైన చోట ఉపయోగించిన నీటిని మొక్కలకు, ఇతర అవసరాలకు పునర్వినియోగించుకోవాలని తెలిపారు. బోర్లు, భూగర్భ జలాలను కూడా విచక్షణతో వినియోగించాలని సూచించారు.“నీరు వృథా చేయడం అంటే భవిష్యత్తును వృథా చేయడమే. ప్రతి నీటి బొట్టును కాపాడటం, ఎల్ నినో వంటి వాతావరణ ప్రభావాలను సమర్థవంతంగా ఎదుర్కోవడం మనందరి బాధ్యత” అని సామాజికవేత్త శ్రీనివాస్ అన్నారు

గాయపడ్డ ఆటో కార్మిక బాధితుడికి రూ.8 వేల సాయం

ప్రజాపక్షం/గోవిందరావుపేట: పేద ప్రజల కష్టాల్లో నేనున్నానంటూ ముందుకు వస్తున్నాడు బాడిశ నాగ రమేష్ సేవే లక్ష్యంగా చేసుకుని ప్రజలకు అండగా నిలుస్తున్నాడు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పసర గ్రామానికి చెందిన శ్రీనివాస రెడ్డి ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి కుటుంబానికి జీవనాధారమైన ఆటో కూడా పూర్తిగా దెబ్బతింది దింతో ఆ కుటుంబం ఇబ్బందుల్లో పడింది గాయాల బాధ ఒకవైపు బతుకుదెరువు ఆగిపోవడం మరోవైపు ఆ కుటుంబాన్ని కుంగదీసింది ఈ విషయం తెలుసుకున్న శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బీఆర్ఎస్ ములుగు జిల్లా యువజన విభాగం ప్రధానం కార్యదర్శి బాడిశ మాజీ ఎంపీటీసీలు లకావత్ చందులాల్ ఉట్ల పృథ్వీరాజ్ వెలిశాల స్వరూప బాలాజీనగర్ సర్పంచ్ మాలోత్ గాంధీ పసర గ్రామ అధ్యక్షుడు శ్రీనావాస చారి వెంకట రాములు గడ్డం సారయ్య రవీందర్ రెడ్డి పుల్లారావు సాంబుల్ మహేష్ సంతోష్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటలే సాగు చేయాలి

ప్రజాపక్షం, కమలాపూర్: ప్రస్తుతం నెలకొన్న ఎల్‌నినో దృష్ట్యా రైతులు యాసంగిలో ఆరుతడి పంటలే సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి వేణు రైతులకు సూచించారు. మండలంలోని ఉప్పల్, నేరేళ్ల, మాదన్నపేట, కానిపర్తి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేతి బచావో అభియాన్ కార్యక్రమం కింద రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి వేణు మాట్లాడుతూ.... ఎల్‌నినో దృష్ట్యా భూగర్భ జలాలు తగ్గడం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగే అవకాశం ఉందన్నారు. నీటి లభ్యతే సాగుకు ఆధారం ఆచితూచి పంటల పంపికే రైతుకు శ్రేయస్కారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లు తిరుపతి, ప్రశాంత్, ప్రతాప్, రహీం, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, విద్యుత్ శాఖ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

గంజాయి సేవించిన వ్యక్తిపై కేసు నమోదు..

ప్రజాపక్షం/బెజ్జంకి: గంజాయి సేవించిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు మంగళవారం పోలీసులు తెలిపారు. మండల పరిధిలోని వడ్లూర్‌ఖాసింపేట గ్రామాల మధ్య పోలీసుల ఆధ్వర్యంలో పహరా నిర్వహిస్తున్న క్రమంలో అన్నాడి కళ్యాణ్ రెడ్డి (27) అనుమానస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని (టిహెచ్‌సి) పరీక్షలు నిర్వహించగా గంజాయి సేవించినట్లు నిర్ధారణ కావడంతో ఎన్ డిపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సంధర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని అన్నారు.

రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పి.ఆనంద్ కుమార్ ఎన్నిక



ప్రజాపక్షం/నర్సాపూర్ : తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మెదక్ జిల్లా అధ్యక్షుడు పి. ఆనంద్ కుమార్ ఎన్నికయ్యారు. సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్‌లో మంగళవారం నిర్వహించిన సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. రేషన్ డీలర్ల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆనంద్ కుమార్ పేర్కొన్నారు.

మక్త వెంకటాపురం గ్రామసభ వాయిదా

ప్రజాపక్షం/రేగోడు : ఎల్ నేనోపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఏర్పాటుచేసిన గ్రామసభ వాయిదా పడింది. గ్రామ పాలక మండలి అందుబాటులో లేకపోవడంతో వెంకటాపురం గ్రామసభ వాయిదా వేసినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు పంచాయతీరాజ్ మంత్రి కమిషనర్ లతో సర్పంచ్లకు పంచాయతీ కార్యదర్శులకు వీడియో కాన్ఫరెన్స్ ఉన్నందున కొత్వాల్ పల్లి, వాయిదా పడ్డ వెంకటాపురం గ్రామసభలను నవంబర్ 7వ తేదీన నిర్వహిస్తామని తెలిపారు

రబీ సీజన్ లో ఆరుతడి పంటలు వేసుకోవాలి



ప్రజాపక్షం/అల్లాదుర్గం: మండల పరిధిలో గల అప్పాజీ పల్లి గ్రామంలో మంగళవారం ఎమ్‌పిడిఒ వేద ప్రకాశ్ రెడ్డి, సర్పంచ్ గందలి రవికుమార్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఎలి నో ప్రభావంతో వర్షాలు రానందున రబీ సీజన్ కు సంబంధించిన ఆరుతడి పంటలు వేసుకోవాలని తెలిపారు. గ్రామానికి జల శ్రీ కింద మంజూరైనటువంటి ఇంకుడు గుంతలు బోర్ రీఛార్జి పనులు త్వరగా చేసుకోవాలని సూచించారు. నీటిని విద్యుత్ వృధా చేయకూడదని పొదుపుగా వాడుకోవాలని తెలిపారు. గ్రామంలో 100% నల్ల కలెక్షన్లు ఇచ్చిన గ్రామంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నెల వంక, ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఇ ఇ విజయభాస్కర్ రెడ్డి, ఈజిఎస్ టిఏ రాహుల్ , ఉప సర్పంచ్ రమేష్, సభ్యులు సాయిలు పోచయ్య బేతయ్య రాముల నాయక్ అంగన్వాడి టీచర్లు మంజుల శోభ మహేశ్వరి లలిత తదితరులు పాల్గొన్నారు.

అమర వీరుల స్ఫూర్తితో రక్తదాన శిబిరం



ప్రజాపక్షం/మనోహరాబాద్ : అమరవీరుల స్ఫూర్తితో రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారికి ప్రాణదాతలుగా నిలవాలని మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ యువతకు పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ల సూచనల మేరకు మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ మంగళవారం తెలిపారు. మండల కేంద్రమైన మనోహరాబాద్‌లోని శుభం ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9 గంటల నుంచి ఈ రక్తదాన కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ శిబిరంలో యువత, ప్రజలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని ఎస్ఐ కోరారు. రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయంలో ఉన్న ఎంతోమందికి సహాయం అందించవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రమాదాలు, ఇతర అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు రక్తం ఎంతో అవసరమని, రక్తం అందుబాటులో లేక ఇబ్బందులు ఎదురుకాకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని సూచించారు. రక్తదానం అనేది మరొకరికి ప్రాణం పోసే గొప్ప సేవ అని,ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఎస్ఐ సుభాష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌కు షాక్.. బిఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు



ప్రజాపక్షం / పెద్ద శంకరంపేట : పెద్ద శంకరంపేట మండలంలోని కోలపల్లి, గొట్టిముక్కల గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు, మాజీ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి భూపాల్‌రెడ్డి సమక్షంలో హరీశ్‌రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కోలపల్లి గ్రామానికి చెందిన హట్కారి గణేష్‌రావు పటేల్, మాజీ పార్టీ అధ్యక్షుడు చాకలి నరేష్, గొట్టిముక్కల గ్రామానికి చెందిన తోట యాదగిరి, పెరుమాండ్ల నర్సింలుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి భూపాల్‌రెడ్డి నాయకత్వంపై విశ్వాసంతోనే పార్టీలో చేరుతున్నట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ రైతుబంధు అధ్యక్షుడు సురేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు దత్తు, దామోదర్, చంద్రకాంత్, సంగమేశ్వర్, ఆగమయ్య, ప్రభాకర్, రాజు తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



ప్రజాపక్షం / నిజాంపేట : మెదక్ జిల్లా నిజాంపేట పోలీస్ స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో పోలీస్ అక్క కార్యక్రమం నిర్వహించడంతో పాటు డ్రగ్స్, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలీసులు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సైదా, సందీప్‌రెడ్డి, ఎస్ఐ రాజేష్, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా కల్వకుంట్ల వంశీధర్‌రావు జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/ సిద్దిపేట : కెవిఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల వంశీధర్ రావు 53వ జన్మదిన వేడుకలు పట్టణంలోని కొండ భూదేవి గార్డెన్ లో సోమవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని పలు దేవాలయాల్లో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్న కోడూరు, నారాయణరావుపేట, మండల కేంద్రాల్లో బిఆర్ఎస్ నేతలు, అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను, బ్రెడ్ ను పంపిణీ చేశారు. కె.వి.ఆర్ సేన సభ్యులు పట్టణంలోని అనేక కూడళ్ల వద్ద అన్నదానం నిర్వహించారు. కొండ భూదేవి గార్డెన్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. కల్వకుంట్ల వంశీధర్ రావు అభిమానులు రక్తదానం చేశారు. వంశీధర్ రావు, సోదరుడు కన్నారావు సైతం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి, అభిమానులు ఆయనను గజమాలతో, ఖడ్గంతో, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వంశీధర్‌రావు మాట్లాడుతూ..అనేక సామాజిక సేవ కార్యక్రమాలు తమ ఫౌండేషన్ ద్వారా చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నోట్ బుక్స్, పరీక్ష ప్యాడ్స్, మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ, విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ, నిరుద్యోగులకు డ్రైవింగ్ శిక్షణ ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు కొనసాగిస్తానని అన్నారు. ఇంతమంది అభిమానాన్ని చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. మీ అభిమానం, ప్రేమ ఎల్లప్పుడు ఇలాగే ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట్ల కన్నారావు, కెవిఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

దుర్గయ్య కుటుంబానికి జీఎంఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం



ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట : చేపలు పట్టేందుకు వెళ్లి విద్యుత్ షాక్‌తో మృతి చెందిన మల్కాపూర్ గ్రామానికి చెందిన ఎంగం దుర్గయ్య (41) కుటుంబానికి జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు గుజ్జపు మచ్చేందర్ రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. దుర్గయ్య మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆయన, మృతుడి తల్లి పోచమ్మను ఓదార్చి అంత్యక్రియల ఖర్చుల కోసం ఆర్థిక భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, శివశంకర్, రాజు గౌడ్, నారాయణ, పెంటయ్య, కేషయ్య, మహేష్ గౌడ్, సాయిలు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కొండపోచమ్మ దేవాలయ చైర్మన్‌గా అనుగీత బాధ్యతలు స్వీకరణ



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: జగదేవ్ పూర్ మండల పరిధిలోని శ్రీ కొండపోచమ్మ దేవాలయ చైర్మన్‌గా కప్పార అనుగీత బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఆరుగురు పాలక వర్గ సభ్యులతో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి ప్రమాణ స్వీకారం చేయించినది సంగతి విదితమే. కాగా మంగళవారం పూర్తి పాలక వర్గం సభ్యులతో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ విజయ లక్ష్మి ఆధ్వర్యంలో చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనుగీత తన పాలక వర్గం సభ్యులతో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఒ నర్సయ్య గౌడ్,స్థానిక సర్పంచ్ సంధ్యశ్రీనివాస్, ఆర్చకులు రమేష్, కాంగ్రెస్ నాయకులు భానుప్రకాశ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

సికింద్లాపూర్ హుండి ఆదాయం రూ. 1.69లక్షలు



ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట మండలం సికింద్లాపూర్ శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవస్థానం హుండి ఆదాయం రూ. 1లక్షా69వేల382 రూపాయలు వచ్చినట్టు ఆలయ ఈఓ సార శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆలయంలో గత ఐదు నెలలకు సంబంధించి ఆదేవాదాయశాఖ జిల్లా డివిజన్ హుండి పరిశీలకులు వి.రంగారావు, ఆలయ ఈఓ సారశ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీలలితసేవా సంఘం సభ్యులు హుండి లెక్కించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణారెడ్డి, ఉపసర్పంచ్ ఏనుగు ప్రభాకర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ చిల్లర రాజకీయాలు మానుకోవాలి



ప్రజాపక్షం/రామాయంపేట: ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు చేస్తున్న చిల్లర రాజకీయాలు మానుకోవాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఎస్ఐఆర్ జిల్లా కన్వీనర్ రాగి రాములు మంగళవారం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆయన ఆరోపించారు. కేవలం స్వల్పకాలిక రాజకీయ లబ్ధికోసమే కాంగ్రెస్ నాయకులు ప్రజల్లో అనవసరమైన భయాందోళనలు రేకెత్తిస్తున్నారని ఆయన విమర్శించారు. ఓటర్ల జాబితాలో సంపూర్ణ పారదర్శకతను పెంపొందించడం, మరణించిన వారి పేర్లను తొలగించడం, ఒకే వ్యక్తికి వేర్వేరు చోట్ల ఉన్న నకిలీ ఓట్లను గుర్తించి ఏరివేసేందుకే ప్రక్రియను చేపట్టారని స్పష్టం చేశారు. అర్హత లేని నమోదులను నిబంధనల ప్రకారం సరిచేయడమే ధ్యేయంగా అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం అత్యంత కీలకమని, అర్హులైన ప్రతి ఓటరు తమ హక్కులను కోల్పోకుండా చూడడమే ఈప్రక్రియ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. అర్హులైన ఓటర్లకు అన్యాయం జరుగుతుందంటూ ఎలాంటి ఆధారాలు లేకుండా కాంగ్రెస్ పార్టీ ఆరోపనలు చేయడం సరికాదన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయని కాంగ్రెస్ చేస్తున్న ఆరోపనలను వాస్తవాలతో నిరూపించాలని సవాలు విసిరారు. ఒకవేళ సాంకేతిక కారణాల వల్ల లేదా పొరపాటున ఎక్కడైన అర్హులైన వారి పేర్లు తొలగించబడి ఉంటే వాటిని రాజకీయం చేయకుండా నిబంధనల ప్రకారం సంబందిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైందని దాన్ని వివాదం చేయవద్దని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ ఇకనైనా తన రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలను విడనాడాలని డిమాండ్ చేశారు.

వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతికి రైతునేస్తం...



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: రైతుల సంక్షేమం,వ్యవసాయ అభివృద్ధి, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాలలో మంగళవారం నిర్వహించిన రైతునేస్తం కార్యక్రమంలో వ్యవసాయ శాఖతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా రైతు ఉత్పత్తిదారు సంస్థలు, ప్రాథమిక సహకార సంఘాలు, స్వయం సహాయక సంఘాలను వ్యవసాయ రంగ అభివృద్ధిలో మరింత క్రియాశీలకంగా చేయాలనే ఉద్దేశ్యంతో వారికి వ్యవసాయ యాంత్రిక పరికరాలను సిఎచ్సి ద్వారా ఏర్పాటు చేసుకొనుటకు, వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయు విధంగా మౌలిక వసతుల కల్పన, వివిధ పరిశ్రమలచే వీరి ఉత్పత్తులకు సరైన ధర లభించేలా అవకాశాలను కల్పించే విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రైతుల ఆదాయాన్ని ద్విగుణీకరించేలా కృషిచేయాలని, ఎపిసి మార్గదర్శకాలను తెలుపుతూ వివిధ సంస్థలతో ఎఫ్పిఒ, ఎస్ఎచ్జిలు కలిసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు (ఎడిఎ) పద్మ, మండల వ్యవసాయ అధికారి శ్రీనాథ్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్డిఎ) ప్రాజెక్టు డైరెక్టర్ (పిడి) జయరాం, జిల్లా సహకార మార్కెటింగ్ సంస్థ (డిఎమ్సి) ప్రతినిధులు, నాబార్డు అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ (ఎల్డిఎమ్)హరిబాబు, రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్పిఒ) ప్రతినిధులు, పొన్నాల గ్రామ సర్పంచ్ వెంకటయ్య, ఉప సర్పంచ్ సృజన సంపత్, వార్డు మెంబర్లు, గ్రామ రైతులు, ప్రజా ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

ఆరు తడి పంటలు వేసుకోవాలి– గ్రామ సభలో అధికారుల సూచన



ప్రజా పక్షం/రేగోడు : వేసవిలో వ్యవసాయ బోర్ల కింద ఆరుతడి పంటలు వేసుకోవాలని వరి పంట వెయ్యొద్దని ఎంపీడీవో శ్రీనివాస్ ఏఈఓ మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం తిమ్మాపురం గ్రామంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తాగునీరు సాగునీరు ఇందిరమ్మ ఇండ్లపై చర్చించారు. బోర్ల వద్ద తక్కువ నీటితో పండే పంటలు వేసుకోవాలని సూచించారు తాగునీరు సమస్య రాకుండా వ్యవసాయ బోర్లా నుంచి తాగునీరు అందించే చర్యలు తీసుకుంటామని అన్నారు. వి బి జి రాంజీ పథకంలో క్రింద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని తెలిపారు రెండో విడత ఇందిరమ్మ నిర్మాణాలు చేసుకోవాలని తెలిపారు ఇందిరమ్మ ఇండ్ల వివరాలు సంబంధిత సమావేశానికి హాజరు కాలేదని ఉన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిర్మల మహేష్ కుమార్ గ్రామ కార్యదర్శి నాయకులు సుదర్శన్ సాయిలు భాగయ్య ఫీల్డ్ అసిస్టెంట్ దశరథ్ తదితరులు ఉన్నారు

అగ్నిప్రమాదానికి ఆహుతైన ఇళ్లు



ప్రజాపక్షం/శివ్వంపేట: శివ్వంపేట మండలం కొత్తపేట గ్రామంలో మంగళవారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో మూడు ఇళ్లు దగ్ధమయ్యాయి. వివరాలలోకి వెళితే గ్రామానికి చెందిన నింగరబోయిన ప్రవీణ్ ఇంట్లో మంటలు చెలరేగి పక్కనే ఉన్న నింగరబోయిన వెంకటేష్ ఇంటికి వ్యాపించాయి. అనంతరం మరో ఇల్లు అయిన శివంపేట శేఖర్ ఇంటికి చేరుకోగా గమనించిన స్థానికులు ఫైరింజన్‌కు కాల్ చేసి తెలిపారు. నింగరబోయిన ప్రవీణ్ ఇంట్లో ఉన్న లక్షా50వేల నగదుతో పాటు ఇంట్లోని సామాగ్రి కాలి బూడిదై భారీ నష్టం జరిగింది. వెంకటేష్ ఇల్లు 50శాతం నష్టం జరగగా శేఖర్‌కు చెందిన ఇల్లు 25శాతం దెబ్బతిన్నది. ఈ ప్రమాదంలో ప్రాననష్టం జరగనప్పటికి భారీ ఆస్తినష్టం జరిగిందని సర్పంచ్ రాములు తెలిపారు.

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌తో ఎమ్మెల్యే జిఎంఆర్ భేటీ



ప్రజాపక్షం/పటాన్‌చెరు : తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు బిఆర్ఎస్ అధ్యక్షులు, కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళ వారం సాయంత్రం ఎర్రవల్లి లోని కేసీఆర్ ఫామ్ హౌస్‌లో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ,సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్‌రావుతో కలిసి కేసీఆర్ కు కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 30వ తేదిన హైదరాబాద్‌లో నిర్వహించనున్న తన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి కుమారుడు, గూడెం సందీప్ రెడ్డి నిశ్చితార్థ వేడుకకు హాజరు కావాలని కేసీఆర్ కు ఎమ్మెల్యే జిఎంఆర్ ఆహ్వానించారు. అనంతరం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని కేసీఆర్ కు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రతి నీటి బొట్టు అమ్యూలమే

-గుంతపల్లి సర్పంచ్ అనంత్‌రెడ్డి



ప్రజాపక్షం/-కొండాపూర్ : నీరు జీవకోటికి ప్రాణాధారం, ప్రతి నీటి బొట్టు అమూల్యమైన దని నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని గుంతపల్లి సర్పంచ్ అనంత్‌రెడ్డి సూచించారు. నీటి ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించి భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా చూడాల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడ్డ కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వర్షపు నీటిని ఓడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొదించుకోవాలని ,ఇంటి పరిసరాల్లో నీరు వృథాగా పోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు నీటి సంరక్షణలో భాగస్వాములై నీటి వనరులను కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. నీటిని కాపాడుకుందాం ,భవిష్యత్ తరాలకు భరోసా కల్పిద్దాం అని సర్పంచ్ అనంత్ రెడ్డి పేర్కొన్నారు.

ప్రధానిపై ఖర్గే వ్యాఖ్యలు.. ఫ్లెక్సీదగ్ధానికి బిజెపి యత్నం



ప్రజాపక్షం/ సిద్దిపేట : పాట్నాలో శ్రీకృష్ణసింగ్ జయంతి కార్యక్రమంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని మోడీ తో పాటు వారి తండ్రి పైన చేసిన వ్యాఖ్యలకు నిరసిస్తూ సిద్దిపేటలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన చేపట్టారు. బిజెఆర్ చౌరస్తా వద్ద ఖర్గే ఫ్లెక్సీ దగ్ధానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బిజెపి శ్రేణులు రోడ్డుపై బైఠాయించి ఖర్గే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర ముదిరాజ్ మాట్లాడుతూ ఖర్గే వ్యాఖ్యలు అనుచితం, దుర్మార్గమని ఖండించారు. నడవలేని స్థితిలో ఉన్న ఖర్గే.. దేశం కోసం నిర్విరామంగా పనిచేస్తున్న ప్రధానిపై నోరు జారడం సరికాదన్నారు. ఓటు చోరీ పేరుతో సంఘ విద్రోహ శక్తులతో చేతులు కలిపి దుర్మార్గంగా మోడీ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. ఖర్గే వ్యాఖ్యలు ప్రతిపక్ష పార్టీ యొక్క అసంతృప్తిని ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. వెంటనే ఖర్గే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు విభీషణ్ రెడ్డి, బాసంగారి వెంకట్, కాసని కొట్టు సంతోష్, ముచ్చర్ల నాగరాజు, కొత్తపల్లి వేణుగోపాల్, వంశీకృష్ణ గౌడ్, గోనె మార్కండేయులు, ఉమారెడ్డి, పద్మ, సుమతి, శశిధర్ రెడ్డి, సురేష్, శివకుమార్, బందరం కనకరాజ్, భోగి శ్రీనివాస్, గంధే సంతోష్, అరిగే యాదగిరి, వెంకట్ రావు, ఎర్వ గణేష్, ప్రసాద్ వల్లెపు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు చేస్తున్న వారిని తొలగించాలి...

ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్: ఫేక్ సర్టిఫికెట్లను సమర్పించి ఉద్యోగాలు చేస్తున్న వారిపై, పదోన్నతులు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ ఫర్ ఆర్టిఐ స్టేట్ ప్రెసిడెంట్ ఎండీ షాదుల్ డిమాండ్ చేశారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ ఎంపిడిఒ కార్యాలయం వద్ద మాట్లాడుతూ దూర విద్య ద్వారా డిగ్రీ, పిజి కోర్సులు అందించే యూనివర్సిటీలు, స్టడీ సెంటర్లు, ఆఫ్ క్యాంపస్ కేంద్రాలు, ప్రాంచైజీల విషయంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) పలు నిబంధనలను స్పష్టం చేసిందని తెలిపారు. 2014 జూన్ 2 తర్వాత గుంటూరులోని ఆచార్య నాగార్జున ఓపెన్ యూనివర్సిటీ నుండి డిగ్రీ, పిజి పూర్తి చేసిన వారు స్టడీ సెంటర్ పరిధి వెలుపల ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారి ఉద్యోగాలు చెల్లవని హైకోర్టు స్పష్టం చేసిందని పేర్కొన్నారు. ఈ తీర్పు ఆధారంగా టిజిపిఎస్సి సైతం అలా ఉద్యోగాలు పొందిన వారి ఎంపికలను సైతం తిరస్కరించిందని, ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగాలు చేస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. ఓపెన్ యూనివర్సిటీలు, స్టడీ సెంటర్లు, ఆఫ్ క్యాంపస్ సెంటర్స్, దూర విద్య కాలేజీల పరిధి, ఇతర అంశాలపై నిబంధనలు స్పష్టం చేస్తూ యుజిసి సైతం పబ్లిక్ నోటీస్ జారీ చేసిందని గుర్తు చేశారు. ఒక యూనివర్సిటీ నుండి పట్టాలు పొంది మరో యూనివర్సిటీ పరిధిలో ఉద్యోగాలు చేస్తున్న వారిని తొలగించాలని, హైకోర్టు, టిజిపిఎస్సి ఉత్తర్వులను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

వ్యవసాయ బోర్ల నుంచి పరిశ్రమలకు నీటి తరలింపు పై చర్యలు ఏవి

ప్రజాపక్షం/నంగారెడ్డి : ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి భవిష్యత్తులో నీటి వనరులపై ఒత్తిడి పెరిగే అవకాశమున్న నేపథ్యంలో తాగునీటి సమస్యను ముందుగానే అంచనా వేసే తగిన చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింతప్రభాకర్ డిమాండ్ చేశారు. ఒకవైపు ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుంటే మరోవైపు వ్యవసాయ బోర్ల నుంచినీటిని ట్యాంకర్ల ద్వారా పరిశ్రమలకు తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్షా సమావేశంలో మంత్రులు పొంగులేటిశ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి ,దామోదర రాజనర్సింహా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సరఫరా వ్యవసాయ బోర్ల వినియోగం పరిశ్రమలకు నీటి తరలింపు భూసేకరణ పరిహారం వంటి అంశాలను సమీక్షలో చర్చించారు. ప్రజల దాహార్తిని తీర్చడానికి సరిపడా నీరు లేదని చెబుతున్న అధికారులు గ్రామాల పరిధిలోని వ్యవసాయ బోర్ల నుంచి ట్యాంకర్ల ద్వారా పరిశ్రమలకు నిరంతరాయంగా నీటిని తరలిస్తున్న వ్యవహారంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వ్యవసాయ విద్యుత్‌ను వినియోగించుకుంటూ బోర్ల నుంచి నీటిని తోడిపోసి ట్యాంకర్లను నింపుతున్నారని, ఈ వ్యవహారం అధికారులకు తెలిసి జరుగుతొందన్న ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. వ్యవసాయ అవసరాల కోసం ఏర్పాటు చేసిన బోర్ల నీటిని ఇతర అవసరాలకు పెద్ద ఎత్తున తరలిస్తే భూగర్భ జలమట్టాలు, మరింత పడిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సంగారెడ్డి పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కొరత ఏర్పడకుండా ప్రత్యామ్నాయ వనరులను గుర్తించాలని అవసరమైన ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరపరా చేయాలని,నీటి వినివియోగంపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. లేదంటే ఖాళీ కడవలతో రోడ్లపైకి వస్తారని హెచ్చరించారు. పరిశ్రమల స్థాపన కోసం భూసేకరణ చేపట్టిన మునిదేవునిపల్లి ప్రాంతంలో కొందరు రైతులకు ఇప్పటికీ పూర్తి స్థాయిలో పరిహారం అందలేదని ఎమ్మెల్యే చింతప్రభాకర్ ఆరోపించారు. దళారులు రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ ఇబ్బందులు పెడతామంటూ బెదరించి తక్కువ ధరలకు భూములు కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాల్సిన భాద్యత ప్రభుత్వంపై ఉందని, పంపిణిలో ఏలాంటి అక్రమాలకు తావు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్న చింతప్రభాకర్ నీటి సమస్యను రాజకీయ అంశంగా కాకుండా ప్రజల జీవనాదారానికి సంబందించిన అత్యంత కీలకమైన సమస్యగా పరిగణించాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని ,నీటి వనరులను దుర్వినియోగాన్ని అరికట్టి ప్రజలకు సకాలంలో తాగునీరు అందించేలా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

బూరుగుపల్లిలో విషాదం...

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: బూరుగుపల్లి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. మేనత్త అంత్యక్రియలకు హాజరైన మేనల్లుడు ప్రమాదవశాత్తు మంగళవారం బావిలో పడి మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బూరుగుపల్లి గ్రామానికి చెందిన గంగాధరి భాగ్యమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈ నెల 26వ తేదీ రాత్రి 11 గంటలకు మృతి చెందారు. మంగళవారం ఆమె సొంత వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. దహన సంస్కారాలు పూర్తయిన అనంతరం స్నానాలు చేసేందుకు వెళ్లిన సమయంలో మిరుదొడ్డి మండలం కొండాపురం గ్రామానికి చెందిన తరిగొప్పుల బాలరాజు పక్కనే ఉన్న బావి వద్ద ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడి బాలరాజు మృతి చెందాడు. సమాచారం అందుకున్న అగ్నిమాపక, పోలీసు అధికారులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకొని బావిలో నుంచి బాలరాజు మృతదేహాన్ని వెలికితీసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనపై సంబంధిత సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ నవత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. మేనత్త అంత్యక్రియలకు వచ్చి మేనల్లుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు.

యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు



ప్రజాపక్షం/టేకుమట్ల: టేకుమట్ల మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఆధ్వర్యంలో గర్మిళ్లపల్లి గ్రామ సర్పంచ్ పచ్చిక దిలీప్ రెడ్డి అధ్యక్షత రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాక్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష భీమా, జీవన్ జ్యో బీమా యోజన, అటల్ పెన్షన్ ఇతర వ్యవసాయ వ్యాపార లోన్స్ కొరకు అవగాహన సదస్సు నిర్వహించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉప సర్పంచ్ నల్లబెల్లి మొండయ్య, డిఆర్పీ యూనియన్ బ్యాంక్ బిసి నలిగింటి సంపత్‌కుమార్, కస్నూరి ప్రశాంత్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలి

ప్రజాపక్షం/జనగామ: విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపైనా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సూచించారు. మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో జిల్లా స్థాయి సిడబ్ల్యూస్ఎన్ ఆటలు, క్రీడా పోటీలను నిర్వహించగా జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనసులో ఆందోళన బాధలు ఉన్నప్పటికి క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఉపశమనం పొందచ్చునని, ఆటలు, క్రీడలు, ఆడటం ద్వారా ఉత్సాహంగా, సానుకూల దృక్పథంతో పనులు చేయగలుగుతారన్నారు. క్రీడలు, శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి సానుకూల ఆలోచనా విధానాన్ని పెంపొందిస్తాయని, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని, వ్యక్తిత్వ వికాసాన్ని మెరుగు పరుస్తాయన్నారు. చిన్న వయసు నుంచే విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ



నైపుణ్యం సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని, వారి కృషి ఫలితంగానే జనగామ జిల్లా విద్యారంగంలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సారి ప్రభుత్వ పాఠశాలల్లో మూడు వేల మంది విద్యార్థులు అదనంగా చేరారని, ఇది ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న విద్యా, క్రీడా సదుపాయాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు చెస్, క్యారమ్, టెన్నిస్ వంటి క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. చెస్ ఆడడం వలన ఆలోచనా సామర్థ్యం గణిత నైపుణ్యాలు, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం మెరుగు పడతాయన్నారు. టెన్నిస్ వంటి క్రీడలు, ఏకాగ్రత వేగంగా స్పందించే సామర్థ్యాన్ని పెంపొందిస్థాయని, క్రీడాల్లో ప్రతిభ కనబరిస్తే పారా ఓలింపిక్స్, ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడల వంటి అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశాలు ఉంటాయన్నారు. తల్లిదండ్రులు తమ పల్లిలను కేవలం చదువులకే పరిమితం చేయకుండా కనీసం ఒక క్రీడలోనైనా నైపుణ్యం సాధించేలా ప్రోత్సహించాలని కోరారు. చదువుకు ఇచ్చే ప్రాధాన్యతతో పాటు క్రీడాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆ కార్యక్రమంలో విద్యాశాఖ ఎడి శ్రీనివాస్, ఎజ్జీఓ కార్యదర్శి గోర్‌సింగ్, సిఎంఓ యాదగిరి పాల్గొన్నారు.

చదువుకు బస్సు కష్టాలు... విద్యార్థుల గోడు వినేదెవరు?

ప్రజాపక్షం/నెక్కొండ: పాఠశాల గంట మోగేలోపు తరగతి గదికి చేరుకోవాల్సిన విద్యార్థులు..బస్సు కోసం ఎదురుచూస్తూ రోడ్డపైనే సమయం గడపాల్సిన దుస్థితి! సరైన రవాణా సౌకర్యం లేక చదువులకు ఆటంకం కలుగుతున్నా ఆర్‌టిసి అధికారుల నుండి స్పందన లేదని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంకటగిరి, ఇంటికన్నె, పెద్దకొర్పోల్, మడిపల్లి, గుండ్రపల్లి మీదుగా నెక్కొండకు వెళ్లే మార్గంలో విద్యార్థుల అవసరాలకు అనగుణంగా బస్సు సౌకర్యం కల్పించాలని మహబూబాబాద్ ఆర్‌టిసి డిపో మేనేజర్‌ను కోరుతున్నారు. ఈ సమస్యపై పలు మార్లు వినతిపత్రాలు సమర్పించినా పరిష్కారం లభించలేని పేర్కొంటున్నారు. బస్సు లేక చదువుకు బ్రేక్ పడకూడదు! విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ మార్గంలో తక్షణమే పల్లె వెలుగు బస్సును నడపాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజా రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా విద్యార్థుల ఇబ్బందులకు ముగింపు పలకాలని, అధికారులు ఇకనైనా స్పందించాలని, అలాగే స్థానిక ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి చొరవ చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కరువు జిల్లాగా హనుమకొండ జిల్లాను ప్రకటించి ఆదుకోవాలి

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ఎల్ నినోతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులున్న నేపథ్యంలో కరువు జిల్లాగా హనుమకొండ జిల్లాను, అదేవిదంగా కరువు పరిస్థితులలో ఒక్కరికీ 12 కిలోల బియ్యం, 14 రకాల నిత్యావసర వస్తువులు చౌక దుకాణాల ద్వారా సరఫరా చేయాలని పాలక వర్గాలను సీపీఐ హనుమకొండ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్ డిమాండ్ చేశారు. మంగళవారం రామారంలోని ఓఆర్ఆర్ బ్రిడ్జి శాఖ సీపీఐ శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం శాఖ సహాయ కార్యదర్శి పొక్కుల సదానందం అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా సిపిఐ హనుమకొండ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న తీవ్రమైన కరువు పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని, అదేవిదంగా చౌకధరల దుకాణాల ద్వారా ప్రస్తుతం అందిస్తున్న ఒక్కరికీ 6 కిలోల బియ్యానికి తోడు మరో 6 కిలోల బియ్యం కలిపి మొత్తం 12 కిలోల బియ్యం, అదేవిదంగా 14 రకాల నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని, నష్టపోయిన పంటలకు, రైతులకు నష్టపరిహారమిచ్చి ఆదుకోవాలని, ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి దామెర సుదర్శన్, శాఖ సహాయ కార్యదర్శి పొక్కుల సదానందం, భోగం అనురాధ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేతో మర్యాదపూర్వకంగా భేటీ

ప్రజాపక్షం/భూపాలపల్లి : రెడ్డి గాండ్ల సంఘం భూపాలపల్లి నూతన కార్యవర్గం, కుల పెద్దలు ఆ సంఘం అధ్యక్షులు అయిత కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి లను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను, చైర్మన్ ప్రకాష్ రెడ్డిని శాలువాలతో సత్కరించగా, నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే, చైర్మన్ అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేను భూపాలపల్లి లో రెడ్డి గాండ్ల కుల సంఘం భవన నిర్మాణానికి నిధులు ఇవ్వాలని అడగగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి భవన నిర్మాణానికి నిధుల మంజూరు కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అయిత



కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెన్నపురెడ్డి మహేష్ రెడ్డి, ఎనగంటి శంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కామిడి సుధాకర్ రెడ్డి, కోశాధికారి చల్ల తిరుపతి రెడ్డి, గౌరవ అధ్యక్షులు గద్దె పోచిరెడ్డి, ముఖ్య సలహాదారులు బండ పద్మా రెడ్డి, కుంభం శ్రీనివాస్ రెడ్డి, చల్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రచార కార్యదర్శి పోటు సత్యనారాణ రెడ్డి, ఎనగంటి మల్లారెడ్డి, చల్ల రవీందర్ రెడ్డి, బొమ్మన శ్రీనివాస్ రెడ్డి, అయిత వీరా రెడ్డి, ఎనగంటి అశోక్ రెడ్డి, చీర్ల జగన్ రెడ్డి, సింగిరెడ్డి రాజిరెడ్డి, నాగుల రాజిరెడ్డి, కుల పెద్దలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్



ప్రజాపక్షం/ములుగుః ములుగు పట్టణంలోని గొల్లవాడకు చెందిన జక్కుల ఓదమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. ఒదమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించినట్లు తెలిపారు. కష్టకాలంలో మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆత్మ కమిటీ డైరెక్టర్ జక్కుల రేవంత్ యాదవ్, జిల్లా నాయకులు లక్కీ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి బొమ్మగాని ప్రభు, జక్కుల రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం పనుల పరిశీలన, లెప్రసీ కేసుల గుర్తింపు సర్వే పర్యవేక్షణ



ప్రజాపక్షం/ వరంగల్ : వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి గారు సంగెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తీగరాజుపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం (ఏఏఎం)ను సందర్శించి, అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్, నిర్మాణ కాంట్రాక్టర్‌తో మాట్లాడి, నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, నిర్మాణ పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. అనంతరం తీగరాజుపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం పరిధిలో నిర్వహిస్తున్నలెప్రసీ కేసుల గుర్తింపు కార్యక్రమం సర్వేను పర్యవేక్షించారు. ఇంటింటి సర్వేలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి, కుష్ఠు వ్యాధికి సంబంధించిన అనుమానిత లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. సర్వేలో కుష్ఠు వ్యాధి అనుమానిత కేసులు గుర్తించినట్లయితే, వారిని తదుపరి పరీక్షలు, నిర్ధారణ, అవసరమైన వైద్య సేవల కోసం సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రిఫర్ చేయాలని ఆదేశించారు. ప్రజల్లో కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పిస్తూ, వ్యాధి లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా క్లినిక్‌ను సందర్శించి, అక్కడ అందిస్తున్న వైద్య సేవలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఔట్ పేషెంట్ (ఓపి) రిజిస్టర్, ల్యాబొరేటరీ రిజిస్టర్ , ఐస్ లైన్డ్ రెఫ్రిజిరేటర్ (ఐఎల్ఆర్)ను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ, ప్రయోగశాల సేవలు, టీకాల నిల్వకు సంబంధించిన కోల్డ్ చైన్ నిర్వహణ తదితర అంశాలను తనిఖీ చేశారు. ఆరోగ్య మహిళా క్లినిక్‌కు వచ్చే మహిళలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన వైద్య పరీక్షలను సక్రమంగా నిర్వహించాలని, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు నవీకరించాలని సిబ్బందికి సూచించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమానికి సంబంధించిన అన్ని పనితీరు సూచికలను సమీక్షిస్తూ, ప్రతి సూచికలో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయపర్తి లో వివిధ విభాగాలను ఓపి, ఫార్మసి, ల్యాబ్ లను తనిఖీ చేశారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ను పూర్తి స్థాయిలో నిర్వహించాలని, పెర్ఫార్మెన్స్ పెంచాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించేందుకు వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగెం వైద్య అధికారి డాక్టర్ వంశీ కృష్ణ , తీగరాజ్ పల్లి వైద్య సిబ్బంది, పర్వతగిరిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ వి. ఉదయ్ రాజ్, డాక్టర్ మౌనిక, పి ఎచ్ సి రాయపర్తి లో వైద్య అధికారి డాక్టర్ అరుణ్ కుమార్, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పెనుగోలు భూముల్లో సర్వేను అడ్డుకున్న ఆదివాసీలు

ప్రజాపక్షం/ వాజేడు: కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని ఏఎన్ఎస్ ఆదివాసి నవనిర్మాణ సేన నాయకులు కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పెనుగోలు గ్రామంలో ఆదివాసీలు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామస్తులకు సమాచారం ఇవ్వకుండా గ్రామ సభ నిర్వహించకుండా రెవెన్యూ, అటవీ, నీటిపారుదల శాఖల అధికారుల భూసర్వేకు ప్రయత్నించడాన్ని ఏఎన్ఎస్ నాయకులు, గ్రామస్తులు అడ్డుకున్నారు. ఐదో షెడ్యూల్ ప్రాంతంలో పీసా, చట్టాలకు అనుగుణంగా గ్రామసభ నిర్వహించిన తర్వాతే సర్వే చేయాలని డిమాండ్ చేశారు. సాగుభూములకు పట్టాలు ఇవ్వకపోతే ఏఎన్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు ఎట్టి విద్యాసాగర్, రాష్ట్ర సామాజిక మాధ్యమాల ప్రతినిధి పాయం అజయ్‌కుమార్, పెనుగోలు గ్రామస్థులు పాల్గొన్నారు.

మండలంలోని లింగాల గ్రామపంచాయతి సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్ గారి ఆధ్వర్యంలో మహిళా సంఘాల సహకారంతో గ్రామంలోని గుడుంబా తయారీదారుల ఇండ్లలో సోదాలు చేసి పట్టుబడిన గుడుంబా డ్రమ్ములని ప్లాస్టిక్ క్యాన్‌లని, తయారీ కోసం వాడే బెల్లం పానకాన్ని పారబోసి తయారీదారులని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక, పంటలు చేతికి రాక ప్రజలు ఇబ్బంది పడుతుంటే గుడుంబాతో రైతులను, ప్రజలను మరింత ఆర్థికంగా దిగజారుస్తు తమ జేబులు నింపుకోవాలని ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోమని గుడుంబాలో నాసిరకమైన వివిద రకాల మత్తు పదార్థాలు కలుపుతూ యువకుల బంగారు భవిష్యత్‌ను దెబ్బతీస్తున్నారని, దీని వలన యువత అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతూ వారి కుటుంబాలు బజారున పడుతున్నాయని అన్నారు. ప్రభుత్వం ఇచ్చె సంక్షేమ పథకాల డబ్బులు గుడుంబా అమ్మే వారి వద్దకే వెళ్తున్నాయని సమస్య ఇలాగే కొనసాగితే ప్రజలు అప్పుల బాధతో ఆత్మ హత్య చేసుకొవాల్సి వస్తుందని ఈ సమస్య పూర్తిగా అంతరించి పోవాలంటే మహిళా సంఘాలు, వివిధ కుల సంఘాలు, ప్రజలు కలిసి పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గడుంబా అమ్మే వారికి ప్రభుత్వం ఇచ్చె సంక్షేమ పథకాలు వర్తించవని, వారిపై యాభై వేల వరకు జరిమానా విదించడం జరుగుతుందని గ్రామ పంచాయతీలో తీర్మానం చేశారు. అలాగే గుడుంబా తయారీదారుల సమాచారం ఇచ్చిన వారిని ప్రశంసించడంతో పాటు వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోడం రాజేష్, వార్డుమెంబర్లు, మహిళా సంఘాలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా సయ్యద్ హస్సేన్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు పైడాకుల ఆశోక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పైడాకుల ఆశోక్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మండలంలో సీనియర్, జూనియర్ తేడా లేకుండా రానున్న ఎంపీటీసి, జడ్పీటీసి ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో అన్ని స్థానాలలో గెలిచేలా సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు.